www.akshratimes.com
తెలుగు దినపత్రిక
అక్షర టైమ్స్
మా అక్షరం ప్రజల పక్షం
ఆనంతపురము జిల్లా /శ్రీ సత్యసాయి జిల్లా

# మంత్రి నారా లోకేష్ సంస్కరణల ఫలితాలు ఇవి

**షైనింగ్ స్టార్స్ అవార్డుల ప్రధానోత్సవంలో ఎమ్మెల్యే దగ్గుపాటి**

**ఆర్థిక మంత్రి పయ్యావులతో కలిసి విద్యార్థులకు అవార్డుల ప్రదానం**

**ఏపీలో విద్యాశాఖ దేశంలో ఆదర్శంగా నిలుస్తోందన్న దగ్గుపాటి**





**అనంతపురం,జూలై20.అక్షర టైమ్స్:-** విద్యాశాఖలో మంత్రి నారా లోకేష్ తీసుకొచ్చిన సంస్కరణల ఫలితాలు మనం ఇప్పుడు చూస్తున్నామని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు. అనంతపురం నగరంలోని జేఎన్టీయూ విశ్వవిద్యాలయం ఎన్టీఆర్ ఆడిటోరియంలో జరిగిన"షైనింగ్ స్టార్స్ 2026" అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ తో కలిసి అవార్డుల ప్రదానం చేశారు. జిల్లా వ్యాప్తంగా 10వ తరగతి, ఇంటర్మీడియ్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేసి, వారి భవిష్యత్ విజయాలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ పేదరికం నుంచి వచ్చి ఈ స్థాయిలో ఉత్తమ మార్కులు సాధించారంటే ఇది ప్రతి ఒక్కరు గర్వించదగ్గ విషయమన్నారు. ఇందులో విద్యార్థుల ప్రతిభతో పాటు ప్రభుత్వ ప్రోత్సాహం చాలా ఉందన్నారు. విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ వచ్చినప్పటి నుంచి రాష్ట్రంలో అనేక సంస్కరణలు తీసుకొచ్చారన్నారు. మొన్నటి వరకు ప్రభుత్వ పాఠశాలలు మూసివేసే పరిస్థితి కనిపించిందని.. కానీ నేడు అదే ప్రభుత్వ పాఠశాలల్లో నో-అడ్మిషన్ బోర్డులు పెడుతున్నారన్నారు. విద్యా ప్రమాణాలు గతం కంటే ఏ విధంగా మెరుగుపడ్డాయని చెప్పడానికి షైనింగ్ స్టార్సే నిదర్శనమన్నారు. ప్రభుత్వ బడిలో సౌకర్యాలు మెరుగుపడ్డాయని, నాణ్యమైన విద్యా కానుక కిట్లు అందజేస్తున్నారన్నారు. ముఖ్యంగా ఉపాధ్యాయులను పూర్తిగా విద్యా బోధనకు పరిమితం చేశారని.. గతంలో ఉపాధ్యాయులను ఏవిధంగా ఇబ్బంది పెట్టారో చూశామన్నారు. విద్యావ్యవస్థలో నాణ్యతా ప్రమాణాలు పెంచడంతో పాటుగా.. విద్యార్థులలో పోటీతత్వాన్ని పెంపొందించేందుకు షైనింగ్ స్టార్స్ పేరుతో అవార్డులు ఇస్తున్నట్టు చెప్పారు. ప్రస్తుతం ఈ షైనింగ్ స్టార్స్ ను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ప్రభుత్వం అందిస్తున్న వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు.

# పేపర్ లీకేజీకి బాధ్యత వహించి మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి

**కదిరిలో యూటీఎఫ్ నిరసన..**

**నీట్,టెట్ అంశాలపై కేంద్రంపై మండిపాటు**



**కదిరి,జూలై20.అక్షర టైమ్స్:-** నీట్ పరీక్ష పేపర్ లీకేజీ, టెట్ వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్ (యూటీఎఫ్) నాయకులు డిమాండ్ చేశారు. రాష్ట్ర యూటీఎఫ్ పిలుపు మేరకు సోమవారం సాయంత్రం కదిరి పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద యూటీఎఫ్ కదిరి డివిజన్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు డి. శ్రీనివాసులు, రాష్ట్ర కౌన్సిలర్ తాహెర్ వలి, జిల్లా కార్యదర్శులు మల్లికార్జున, రవివర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, నీట్ పరీక్ష పేపర్ లీకేజీతో దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు తీవ్ర ఆందోళనకు గురయ్యారని, ఇలాంటి ఘటనలకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. పరీక్షల నిర్వహణలో విశ్వసనీయత దెబ్బతినడం దేశ విద్యా వ్యవస్థకు మచ్చగా మారిందని విమర్శించారు. అలాగే, ఎన్టీఏ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పరీక్షలపై విద్యార్థుల్లో నమ్మకం సన్నగిల్లిందని పేర్కొన్నారు. నీట్ పరీక్షలను కేంద్రం కాకుండా రాష్ట్ర ప్రభుత్వాలే నిర్వహించేలా అవకాశం కల్పించాలని, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని అవసరమైన సంస్కరణలు చేపట్టాలని కోరారు. విద్యారంగ సంస్కరణలు, నీట్ రద్దు వంటి డిమాండ్లతో సామాజిక, పర్యావరణవేత్త సోనమ్ వాంగ్చుక్ చేపట్టిన నిరాహార దీక్షను భగ్నం చేసి అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. 2010కు ముందు నియమితులైన ఉపాధ్యాయులకు టెట్ అర్హతను తప్పనిసరి చేయడం వల్ల దేశవ్యాప్తంగా లక్షలాది మంది ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులు మానసిక ఒత్తిడికి గురవుతున్నారని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యాహక్కు చట్టం అమల్లోకి వచ్చిన తర్వాత మాత్రమే టెట్ నిబంధనలు వర్తించాలని, అంతకుముందు నియమితులైన ఉపాధ్యాయులకు వాటిని వర్తింపజేయడం సరికాదన్నారు. ఉపాధ్యాయ సంఘాలతో సంప్రదింపులు జరపకుండా కేంద్ర ప్రభుత్వం వ్యవహరించడం బాధాకరమని పేర్కొన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి ఎన్టీఏ వ్యవస్థపై సమగ్ర సమీక్ష నిర్వహించాలని, నీట్ వంటి ప్రవేశ పరీక్షలను రాష్ట్రాలకు అప్పగించాలని, ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు కల్పించేలా చట్టపరమైన చర్యలు చేపట్టాలని యూటీఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు రెడ్డి రాజేశ్, ఖాజా, బ్రహ్మ, నజీర్, హనీఫ్, మనోహర్, ఖాదర్ భాష, యుగంధర్, ప్రకాష్, షరీఫ్, సుధాకర్, అనిత, పద్మిని, రజిత, ప్రసన్నలక్ష్మి, చిట్టెమ్మ, విజయ, హరిత తదితరులు పాల్గొన్నారు.

# ఇస్కాన్ ఆధ్వర్యంలో వైభవంగా శ్రీ జగన్నాథ రథయాత్ర మహోత్సవం

**శ్రీ జగన్నాథ రథయాత్ర మహోత్సవంలో**

**పాల్గొన్న మంత్రి సత్యకుమార్ యాదవ్**

**ప్రపంచ సంక్షేమం,వర్షాలు కురిసి రైతులు సుభిక్షంగా**

**ఉండాలని జగన్నాథ స్వామిని**

**ప్రార్థించిన మంత్రి సత్యకుమార్ యాదవ్**

**జగన్నాథుని ఆశీస్సులతో ధర్మవరం అభివృద్ధి పథంలో**

**మరింత ముందుకు సాగాలి : మంత్రి సత్యకుమార్ యాదవ్**

**ఇస్కాన్ సేవలు భారతీయ సంస్కృతికి**

**ప్రతిబింబం : మంత్రి సత్యకుమార్ యాదవ్**

**ఎల్ నినో ప్రభావం తగ్గి సమృద్ధిగా వర్షాలు కురవాలని**

**జగన్నాథుని వేడుకున్న మంత్రి సత్యకుమార్ యాదవ్**





**ధర్మవరం,జూలై20.అక్షర టైమ్స్:-** ధర్మవరం ఇస్కాన్ (ISKCON) ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించిన శ్రీ జగన్నాథ రథయాత్ర మహోత్సవం ఆధ్యాత్మిక వైభవంతో సాగింది. ధర్మవరం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ నుండి బలిజ కళ్యాణ మండపం వరకు నిర్వహించిన ఈ మహోత్సవంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ జగన్నాథ స్వామి, శ్రీ బలరాముడు, శ్రీ సుభద్రాదేవి ఉత్సవ విగ్రహాలను సుందరంగా అలంకరించి రథంపై ప్రతిష్ఠించారు. అనంతరం మంత్రి సత్యకుమార్ యాదవ్ సంప్రదాయబద్ధంగా బూడిద గుమ్మడికాయతో దిష్టి తీసి, జండా ఊపి శ్రీ జగన్నాథ రథయాత్రకు ఘనంగా శ్రీకారం చుట్టారు. అనంతరం భక్తులతో కలిసి స్వామివారి రథాన్ని లాగుతూ భక్తి భావాన్ని చాటిచెప్పారు.మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ... "ఇస్కాన్ సంస్థ ఆధ్వర్యంలో అనేక సంవత్సరాలుగా ధర్మవరంలో శ్రీ జగన్నాథ రథోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించడం అభినందనీయం. శ్రీ జగన్నాథ స్వామి వారి ఆశీస్సులు ధర్మవరం నియోజకవర్గ ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నాను. ప్రతి కుటుంబంలో ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు వెల్లివిరియాలని, పిల్లల భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని జగన్నాథ స్వామిని ప్రార్థిస్తున్నాను." అన్నారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఎల్ నినో (El Nio) ప్రభావం కారణంగా వర్షపాతం అస్థిరంగా ఉండే పరిస్థితులు ఏర్పడి, సాగునీరు, తాగునీటి సమస్యలు తలెత్తే అవకాశాలు ఉన్న నేపథ్యంలో జగన్నాథ స్వామి వారి ఆశీస్సులతో ప్రకృతి అనుకూలించి సమృద్ధిగా వర్షాలు కురవాలని, రైతులు సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ ఎలాంటి ఇబ్బందులు లేకుండా సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షించారు. ఇస్కాన్ సంస్థ ప్రపంచవ్యాప్తంగా ఆధ్యాత్మిక చైతన్యాన్ని విస్తరించడంతో పాటు, అన్నదాన కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలు, ప్రకృతి వైపరీత్యాల సమయంలో సహాయక చర్యలు చేపడుతూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తోందని కొనియాడారు. మానవ సేవే మాధవ సేవ అనే భావనతో సేవలందిస్తున్న ఇస్కాన్ సంస్థ నిర్వాహకులకు ఈ సందర్భంగా మంత్రి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ధర్మవరంలో ఇస్కాన్ సేవలు విశేషం 2013 సంవత్సరం నుంచి ధర్మవరం ఇస్కాన్ ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహిస్తూ భగవద్గీత ప్రచారం, భక్తి కార్యక్రమాల ద్వారా ప్రజల్లో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందిస్తోంది. 2018 నుంచి జగన్నాథ--బలదేవ--సుభద్ర విగ్రహాల ప్రతిష్ఠతో నిత్యపూజలు నిర్వహిస్తోంది. 2023 నుంచి ధర్మవరంలో స్థలాన్ని శంకుస్థాపన చేసి శాశ్వత ఆలయ నిర్మాణ దిశగా అడుగులు వేస్తుండగా, 2026 నాటికి ఈ రథయాత్ర ఐదో ఏడాదిలోకి ప్రవేశించడం విశేషం. ప్రస్తుతం ఆలయ ఇన్‌చార్జిగా శ్రీకృష్ణ మాధవదాస్ సేవలందిస్తున్నారు. ఈ మహోత్సవంలో ఇస్కాన్ ప్రతినిధులు, వివిధ హిందూ ధార్మిక సంస్థల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీ జగన్నాథ స్వామి వారి ఆశీస్సులు పొందారు. కార్యక్రమం మొత్తం భక్తిరసంతో, హరినామ సంకీర్తనలతో, ఆధ్యాత్మిక ఉత్సాహంతో కొనసాగింది


# పీవీకేకేలో కృత్రిమ మేధస్సు, సైబర్ భద్రతపై శిక్షణ






**అనంతపురం,జూలై20.అక్షర టైమ్స్:-** పీవీకేకే ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (అటానమస్) ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో, ఐబీఎం స్కిల్‌బిల్డ్, మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్, కార్పొరేట్ రెడీనెస్ ట్రైనింగ్ సెల్ సంయుక్త సహకారంతో "కృత్రిమ మేధస్సు - సైబర్ భద్రత" అంశంపై వారం రోజుల ప్రత్యేక శిక్షణ శిబిరం సోమవారం ఘనంగా ప్రారంభించారు. జూలై 20 నుండి 25 వరకు నిర్వహించనున్న ఈ శిక్షణలో మూడవ సంవత్సరం ఈసీఈ విద్యార్థులకు కృత్రిమ మేధస్సు, యంత్ర అభ్యాసం, జనరేటివ్ ఏఐ, ప్రాంప్ట్ ఇంజినీరింగ్, సైబర్ భద్రత, నైతిక హ్యాకింగ్, నెట్‌వర్క్ భద్రత, డిజిటల్ రక్షణ, ఆన్‌లైన్ మోసాల నివారణ, సమాచార భద్రత వంటి అత్యాధునిక అంశాలపై నిపుణుల ద్వారా సిద్ధాంత, ప్రాయోగిక శిక్షణ అందించనున్నారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ డాక్టర్ పల్లె వెంకట కృష్ణ కిశోర్ మాట్లాడుతూ.. భవిష్యత్తు ప్రపంచాన్ని కృత్రిమ మేధస్సు, సైబర్ భద్రత రంగాలే నడిపించనున్నాయని అన్నారు. సాంకేతిక పరిజ్ఞానంలో వేగంగా వస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యార్థులు తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. పరిశ్రమలకు అవసరమైన సాంకేతిక నైపుణ్యాలను అందించేందుకు కళాశాల ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బండి రమేష్ బాబు మాట్లాడుతూ.. నేటి డిజిటల్ యుగంలో ప్రతి ఇంజినీరింగ్ విద్యార్థికి కృత్రిమ మేధస్సు, సైబర్ భద్రతపై అవగాహన అత్యంత అవసరమన్నారు. ఈ శిక్షణ ద్వారా విద్యార్థులు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని నేర్చుకోవడంతో పాటు పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను కూడా సొంతం చేసుకుంటారని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల ఉద్యోగ అవకాశాలను మరింత మెరుగుపరుస్తాయని పేర్కొన్నారు. ఉప ప్రిన్సిపాల్, ఈసీఈ విభాగాధిపతి డాక్టర్ దీప్తి జోర్దానా మాట్లాడుతూ.. ఈ శిక్షణలో సిద్ధాంత బోధనతో పాటు ప్రాయోగిక తరగతులు, ప్రత్యక్ష ప్రదర్శనలు, పరిశ్రమలో ఉపయోగించే ఆధునిక పద్ధతులపై శిక్షణ అందిస్తామని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సాంకేతికంగా మరింత ప్రతిభ కనబరచాలని కోరారు. శిక్షణ, ఉద్యోగ కల్పన విభాగం అధికారి వహీదా మాట్లాడుతూ.. ప్రపంచ స్థాయి సంస్థలతో కలిసి నిర్వహిస్తున్న ఈ శిక్షణ విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు ఉద్యోగాలకు అవసరమైన సాంకేతిక, వ్యక్తిత్వ నైపుణ్యాలను అభివృద్ధి చేస్తుందని తెలిపారు. భవిష్యత్తులో ప్రముఖ సంస్థల్లో ఉద్యోగాలు సాధించేందుకు ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ వారం రోజుల శిక్షణలో నిపుణులు ప్రత్యక్ష బోధనతో పాటు వివిధ ప్రాజెక్టులు, అభ్యాస కార్యక్రమాలు, సమస్యల పరిష్కార విధానాలను విద్యార్థులకు పరిచయం చేయనున్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పెరవలి గ్రామం సమీపంలో ట్రాక్టర్ బైకు ఢీకొని ఇద్దరు వ్యక్తులు మృతి





**శింగనమల,జులై20.అక్షర టైమ్స్:-** శింగనమల మండలం పెరవలి గ్రామం వద్ద తాడిపత్రి నుంచి అనంత పురము కు వస్తువు ఉన్న ఎస్ఆర్సి కంపెనీ కూలీలను తోలే ట్రాక్టర్ ను ఢీకొన్న బైకు ఇద్దరు వ్యక్తులు మృతి చెందడం జరిగింది.ఈ వ్యక్తులలో తలారి భాస్కర్ 32 వయసు అనే పెరవల్లి గ్రామానికి చెందినటువంటి వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది.ఇతనికి ఇద్దరు కుమారులు పెద్ద కుమారుడు తొమ్మిదో తరగతి చిన్న కుమారుడు ఆరో తరగతి ఈమె భార్య మానసికంగా పరిస్థితి ఉంది.

రెండో వ్యక్తి పోతురాజు కాలవకు చెందినటువంటి మారుతి 26 వయసు ప్రమాదం జరిగిన వెంటనే ఈయనకు తలకు తీవ్ర గాయాలు కావడం తో హుటాహుటిన ప్రభుత్వ సర్వజన ఆస్పత్రికి తీసుకొని వెళ్లడం జరిగింది. తలకు తీవ్రమైన గాయాలు కావడంతో బెంగళూరు కి తీసుకుపోయే మార్గంలో మార్గమధ్యలో మరణించడం జరిగింది వీరిద్దరి మృతి చెందడంతో రెండు గ్రామంలోని శోక సముద్రంలో ము నగడం జరిగింది.

# వైకాపా నాయకుడుకు ప్రాణహాని ఉంది అనడం హాస్యాస్పదం



**పెద్దవడుగూరు,జులై20.అక్షర టైమ్స్:-** పెద్దవడుగూరు మండల మాజీ జెడ్పిటిసి మాజీ ఎంపీపీ అయిన చిదంబర రెడ్డి కి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్ రెడ్డి, టిడిపి నాయకులు ఎస్వీ రవీంద్రారెడ్డి నుంచి ప్రాణహాని ఉంది అనడం హాస్యాస్పదం గా ఉందని తెదేపా మండలం నాయకులు అన్నారు. పెద్దవడుగూరు లోని తెదేపా కార్యాలయంలో సోమవారం నాయకులు కేశవరెడ్డి దివాకర్ రెడ్డి కన్వీనర్ నాగేశ్వర్ రెడ్డి మాజీ జడ్పిటిసి చిరంజీవిలు ఈశ్వర్ రెడ్డి నాగేశ్వర్ రెడ్డి తలారి విశ్వ తదితరులు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 2000 నుంచి 2019 వరకు ఫ్యాక్షను ఉందంటూ చిదంబరరెడ్డి చెప్పడం ఎంతవరకు చేస్తామన్నారు. 2011 వరకు చిదంబరరెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంలోని జెసి వర్గం వారితోనే ఉన్నాడని అలాంటప్పుడు ఫ్యాక్షన్ కు జేసి వర్గానికి సంబంధం ఏమిటని వారు ప్రశ్నించారు. ఇలాంటి చౌకబారపు మాటలు మాట్లాడి దిగజారుడు తనానికి గురవుతున్నారని ప్రశ్నించారు. 2019లో వైఎస్సార్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మీరు జెసి కుటుంబం పైన అక్రమ కేసులు అరెస్టులు జైల్లో పెట్టించిన దాఖలాలు కనిపించడం లేదా అని వారు అన్నారు. జెసి కుటుంబం పెద్దవడుగూరు మండలాన్ని అభివృద్ధి వైపు తీసుకెళ్తుంటే మీకు ఓర్పు లేక ఇలాంటి మాటలు మాట్లాడడం మేమున్నతనానికి మంచిది కాదని వారు ధ్వజమెత్తారు కార్యక్రమంలో తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు

# గ్రామాల్లో పర్యటించిన మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్ రెడ్డి



**పెద్దవడుగూరు,జులై 20.అక్షర టైమ్స్:-** మండలంలోని మేడిమాకుల పల్లి తెలికి గ్రామాల్లో తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్ రెడ్డి పర్యటించారు ఈ సందర్భంగా ఆయన గ్రామస్తులతో ప్రజలే దేవుళ్ళు అంటూ రాబోయే ఎన్నికల్లో చాలా పోటీ ఉంటుంది అని అన్నారు గ్రామాల్లో నాయకులు ప్రజలతో మమేకం కావాలి అని సూచించారు తాడిపత్రి నియోజకవర్గ ప్రజలే దేవుళ్ళు అని అన్నారు రాజకీయాల్లో కోనసాగాలంటే ప్రజల్లో ఉండాలని అన్నారు ప్రజల సమస్యల్ని పరిష్కరించడానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు కార్యక్రమంలో తెదేపా నాయకులు తదితరులు పాల్గొన్నారు

# వారిది ధనయజ్ఞం మాది జలయజ్ఞం పరిటాల శ్రీరామ్

**ప్రాజెక్టులు ఆగిపోవాలని కోరుకునే నాయకుడు జగన్ రెడ్డి**

**హంద్రీనీవా పర్యటన సందర్భంగా పరిటాల శ్రీరామ్ వ్యాఖ్యలు**

**ఫ్యాక్షన్ గ్రామాల్లో నీరు పారించి.. పరిస్థితుల్ని మార్చామన్న శ్రీరామ్**

**ఎల్-నినో సమయంలో కూడా నీరుండేలా చేసిన నేత చంద్రబాబు.. శ్రీరామ్**



**అనంతపురం,జూలై20.అక్షర టైమ్స్:-** వైసీపీతో పాటు గత పాలకులు ప్రాజెక్టుల పేరుతో ధనయజ్ఞం చేస్తే.. ముఖ్యమంత్రి చంద్రబాబు అన్ని ప్రాంతాలను సస్యశ్యామలం చేసే జలయజ్ఞం సాగుతోందని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. హంద్రీనీవా విషయంలో వైసీపీ నాయకులు చేస్తున్న డ్రామాలకు ధీటుగా శ్రీ సత్యసాయి జిల్లా టీడీపీ హంద్రీనీవా సందర్శన కార్యక్రమాన్ని చేపట్టింది. శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షుడు ఎంఎస్ రాజు ఆధ్వర్యంలో జరిగిన యాత్రలో ఎమ్మెల్యే పరిటాల సునీతతో కలిసి శ్రీరామ్ పాల్గొన్నారు. ముందుగా రామగిరి మండలం కుంటిమద్ది గ్రామంలో హంద్రీనీవా నీటితో కళకళలాడుతున్న చెరువును పరిశీలించారు. స్థానికంగా ఉన్న రైతులతో వారు మాట్లాడారు. ఎప్పటి నుంచి నీరు వస్తున్నాయి. ఎవరి హయాంలో మీకు మేలు జరిగిందన్నది ఆరా తీశారు. ఆ తర్వాత శ్రీ సత్యసాయి జిల్లాలో సాగుతున్న హంద్రీనీవా కాలువ పనులు పరిశీలిస్తూ.. స్థానిక రైతులను కలుసుకుంటూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ రాయలసీమ ప్రాంతంలో ఆర్థిక, సామాజిక అసమానతలను తొలగించాలంటూ నీరందించడమే పరిష్కారమన్న ఉద్దేశ్యంతో ఒక యజ్ఞాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు చేస్తున్నారన్నారు. ఇందులో భాగంగా 2014 నుంచి 2019వరకు హంద్రీనీవా కాలువ మొదటి దశను పూర్తి చేసి.. రెండవ దశలో కీలకమైన పనులన్నీ చేశారన్నారు. దాని ఫలితంగానే జిల్లాలో ఎన్నో వందలాది చెరువులకు, చెక్ డ్యాంలకు నీరు అందుతోందన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో తగరకుంట వంటి ప్రాంతాల్లో గతంలో ఫ్యాక్షన్ గొడవల్లో ప్రశాంతత లేకుండా గడిపేవారన్నారు. అలాంటి గ్రామానికి కూడా నీరు అందించి.. ప్రజలంతా వ్యవసాయంలో నిమగ్నమయ్యేలా చేసిన సంఘటన చంద్రబాబుకే దక్కిందన్నారు. ఒక్క తగరకుంట మాత్రమే కాకుండా అనేక గ్రామాల్లో ఇలాంటి పరిస్థితి కనిపిస్తోందన్నారు. టీడీపీ ఆవిర్భావం నుంచి చంద్రబాబు వరకు రాయలసీమ అభివృద్ధి కోసం పనిచేశారని గుర్తు చేశారు. గతంలో ప్రాజెక్టులంటే తన జేబులు నింపుకునే వాటిగా మాత్రమే చూశారన్నారు. కానీ ఇప్పుడు తక్కువ ఖర్చుతో ప్రాజెక్టులను పూర్తి చేస్తున్న నాయకుడు చంద్రబాబు అని అన్నారు. వైసీపీ నాయకుల పర్యటనలు చూసి ప్రజలు అసహ్యించుకుంటున్నారన్నారు. ఎక్కడైనా ఏ నాయకుడైనా ప్రాజెక్టులు పూర్తి చేయాలని.. ప్రజలు సంతోషంగా ఉండాలని కోరుకుంటారని.. కానీ జగన్ రెడ్డి మాత్రం ప్రాజెక్టులు ఆగిపోవాలి.. దాని విషయంలో రాజకీయాలు చేయాలనుకుంటున్నారన్నారు. ఇలాంటి నాయకుడు ఉన్నందుకు సిగ్గుపడాలన్నారు. వాస్తవంగా ఏం జరుగుతోందన్నది రైతులు, ప్రజలను అడిగితే తెలుస్తుందన్నారు. ఎల్-నినో సమయంలో చెరువుల్లో ఇలా పూర్తి స్థాయిలో నీటితో కళకళ లాడుతున్నాయంటే.. అది చంద్రబాబు ఘనత మాత్రమేనన్నారు. గత ఐదేళ్లలో హంద్రీనీవా ప్రాజెక్టులో కనీసం తట్టెడు మట్టైనా తీశారా అని నిలదీశారు. ఈ రోజు అటు తమిళనాడు బార్డర్ కుప్పం, ఇటు కర్ణాటక బార్డర్ మడకశిర వరకు నీరు తీసుకెళ్తున్నారన్నారు. ఏదైనా మా ప్రభుత్వాన్ని ప్రశ్నించే ముందు.. మనమేం చేశామన్నది చూసుకోవాలని పరిటాల శ్రీరామ్ హితవు పలికారు.

## గుంతకల్ ఆర్యవైశ్య అధ్యక్షుడి కృపాకర్ ను కురువ సంగం అధ్యక్షుడు సోమశేఖర్ సన్మానం



**గుంతకల్,జూలై20.అక్షర టైమ్స్:-(ప్రతినిధి గుమ్మనూరు హరి) :** గుంతకల్ పట్టణం నందు గల వెలిసిన శ్రీ కనక పరమేశ్వరి దేవాలయం కు నూతనంగా ఎన్నుకున్న వంటి ఆర్య వైశ్య అధ్యక్షుడు కృపాకర్ కి కురువ సంఘం అధ్యక్షుడు సోమశేఖర్ సన్మానించారు అలాగే కృపాకర్ మాట్లాడుతూ నాకు తోటి నాయకులు కులం సంగం నాయకులు నాకు సన్మానం చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో గుంతకల్ కురువ సంఘం అధ్యక్షుడు కే సోమశేఖర్ వైస్ ప్రెసిడెంట్ కే మల్లికార్జున గుంతకల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ రామప్ప ట్రెజరీ కె లింగన్న గౌడ్ ( LIC) నారాయణ కే మందాలప్ప కనక వీటి మోహన్ మరియు కుల సంఘం నాయకులు తదితరులు పాల్గొని ఘనంగా సన్మానించారు.

## విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారిని దర్శించుకున్న టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ పత్తి హిమబిందు కుటుంబ సభ్యులు



**గుంతకల్,జులై20.అక్షర టైమ్స్:-(ప్రతినిధి గుమ్మనూరు హరి) :** గుంతకల్ పట్టణం టిడిపి రాష్ట్ర కార్య నిర్వహక కార్యదర్శి డాక్టర్ పత్తి హిమబిందు కుటుంబ సభ్యులకు సమేతంగా విజయవాడ ఇంద్రకీలాద్రిపై వెలసిన కనకదుర్గమ్మ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అలాగే టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి డాక్టర్ పత్తి హిమబిందు మాట్లాడుతూ వర్షాలు బాగా పండాలని రైతులకు పంటలు బాగా పండి రైతులు సంతోషంగా ఉండాలని కోరుకున్నారు అలాగే విజయవాడ కనకదుర్గమ్మ ప్రజలను సంతోషంగా చూడాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా భక్తిశ్రద్ధలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, రాష్ట్రాభివృద్ధి, శాంతి, సుభిక్షం చేకూరాలని మనస్ఫూర్తిగా ప్రార్థించారు. అనంతరం అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించి, ఆలయ అర్చకుల ఆశీర్వాదాలు పొందారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పత్తి హిమబిందు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## వృద్ధులకు ఇంటి దగ్గరకే బియ్యం పంపిణీ చేయాలి: తహసిల్దార్





**పామిడి,జూలై20.అక్షర టైమ్స్:-** స్థానిక మండల రెవెన్యూ కార్యాలయం నందు సోమవారం మండల తహసిల్దార్ షర్మిల ఆధ్వర్యంలో ప్రభుత్వ చౌక ధాన్యపు దుకాణం డీలర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ షర్మిల, సిహెచ్ డిటి కంబక్క మాట్లాడుతూ 60 సంవత్సరాల నుంచి పైన గల వృద్ధులకు ప్రతినెల 26 నుంచి 31వ తేదీ లోపు వారి ఇంటి దగ్గరికి వెళ్లి బియ్యం పంపిణీ చేయాలన్నారు. ఒకవేళ వారు వేలిముద్రలు (తమ్ము) పట్టుకోకపోతే వారి సంబంధించిన కుటుంబ సభ్యులలో ఒకరిది తమ్ము వేయించాలన్నారు. ఈ సందర్భంగా డీలర్లు ఉక్కుముడిగా ప్రతినెల బియ్యం బస్తాలు తూకం తక్కువ వస్తున్నాయని దీనివల్ల లబ్ధిదారులతో అధికారులతో సమస్య జటిలమైపోతున్న దన్నారు. ఈ విషయమై అధికారులకు గుత్తి బియ్యం గోడౌన్ వారికి ఎన్నిసార్లు విన్నవించుకున్న ఫలితం లేదన్నారు. గోడౌన్లో బియ్యం దొంగలిస్తున్నారని ఇది డీలర్లకు ప్రధాన సమస్యగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ షర్మిల, సిహెచ్ డిటి కంబక్క, ఏపీవో ఆదినారాయణమ్మ,, ఆర్ఐ గాయత్రి, వీఆర్వో గోపాల్ రెడ్డి, డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిలకుగుర్తింపు

**ఆర్థికశాఖమంత్రి,కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం**





**పామిడి,జూలై20.అక్షర టైమ్స్:-** మండల కేంద్రమైన పామిడి ఆదర్శ పాఠశాల (మోడల్ స్కూల్) విద్యార్థులకు 10వ.తరగతి పరీక్షా ఫలితాల్లో మండలంలోనే మనస్విని, 586, మోక్ష 583 ప్రథమ స్థాయిని సాధించినందులకు వారి ప్రతిభకు ఫలితముగా సోమవారం ఆర్థిక శాఖమంత్రి పయ్యావుల కేశవ్,జిల్లాకలెక్టర్ ఆనంద్ చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందుకున్నారు. మండల విద్యాశాఖ అధికారులు జయ నాయక్, శ్రీనివాసులు, మరియు ప్రిన్సిపాల్ అరుణకుమారి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా మా పాఠశాల ముందంజలో ఉన్నందున గర్వంగా ఉందని ప్రిన్సిపల్ అరుణకుమారి ఉత్తమప్రతిభ కనబరిచిన మనస్విని, మోక్ష లు మరెన్నో అవార్డులు సాధించాలని అభినందనలు తెలియజేశారు. విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల బృందానికి ధన్యవాదాలు తెలిపారు.

## అనంతపురం జిల్లా గుంతకల్ డివిజన్ జనతా వారధి కన్వీనర్ జిలకర విక్రమ్ ఆధ్వర్యంలో ఆర్డిఓ కు వినపత్రం అందజేత





**గుంతకల్,జులై20.అక్షర టైమ్స్:-(ప్రతినిధి గుమ్మనూరు హరి) :** అనంతపురం జిల్లా గుంతకల్ పట్టణం నందు గల ఈరోజు జనతా వారధి కన్వీనర్ జీలకర్ర విక్రమ్ ఆధ్వర్యంలో ఆర్ డి ఓ కు వినపత్రం ఇవ్వడం జరిగింది అలాగే కన్వీనర్ జీలకర్ర విక్రమ్ మాట్లాడుతూ ప్రైవేట్ ఇండస్ట్రియల్ పార్కుల అభివృద్ధిలో (SC) (,ST) (,BC) ఎస్సీ,ఎస్టి, బిసి, వర్గాలకు సముచిత భాగస్వామ్యం, పారిశ్రామిక యాజమాన్య అవకాశాలు, ఉపాధి కల్పించే విధానపరమైన నిర్ణయాలు తీసుకోవాలని గుంతకల్ (RDO) ఆర్ డి ఓ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది అలాగే ఆర్ డి ఓ స్పందించి మీరు చెప్పినట్లే చేస్తానని తెలియజేశారు ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు జిలకర విక్రమ్ జనతా వారధి గుంతకల్ డివిజనల్ కన్వీనర్ బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నాగసముద్రం శ్రీదేవి ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు జి కృష్ణమూర్తి అనంతపురం జిల్లా ఎలక్షన్ సెల్ జిల్లా కన్వీనర్ గుర్రం సూర్యనారాయణ న్యూటన్ గుంతకల్ ఉపాధ్యక్షులు చంద్రశేఖర్ మరియు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతిభకు పెద్దపేట విద్యార్థులకు నగదు పురస్కారాలు

**రాకెట్ల డెవలప్మెంట్ ఫోర్స్ ఆధ్వర్యంలో విద్యార్థుల ఘన సత్కారం**

**గ్రామం గర్వించేలా చదవండి.. విద్యార్థులకు నిఖిల్ నాథ్ రెడ్డి పిలుపు**



**ఉరవకొండ,జూలై20.అక్షర టైమ్స్:-** విద్యార్థుల్లో ప్రతిభను గుర్తించి మరింత ఉన్నత లక్ష్యాల వైపు ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఉరవకొండ మండలం రాకెట్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం రాకెట్ల డెవలప్మెంట్ ఫోర్స్ (ఆర్డీఎఫ్) ఆధ్వర్యంలో ప్రతిభా పురస్కారాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గత విద్యా సంవత్సరంలో పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను సన్మానించి నగదు బహుమతులు, మొమెంటోలు అందజేశారు. ప్రథమ స్థానం సాధించిన బి. స్పందన (522), ద్వితీయ స్థానం పొందిన వై. తులసి (504 ),తృతీయ స్థానంలో నిలిచిన టి. సుకేషి, బి. ఓంకార్ (499)లను ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థుల తల్లిదండ్రులను కూడా శాలువాలతో సత్కరించి వారి కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నిఖిల్ నాథ్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత విద్యార్థులు కూడా కష్టపడి చదివితే ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చని అన్నారు. విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని క్రమశిక్షణతో చదివి ఉన్నత విద్యను అభ్యసించి మంచి ఉద్యోగాలు సాధించాలని సూచించారు. భవిష్యత్తులో విద్యార్థులకు విద్యా పరంగా అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని హామీ ఇచ్చారు. రాకెట్ల గ్రామ అభివృద్ధి కోసం ఏర్పడిన రాకెట్ల డెవలప్మెంట్ ఫోర్స్ సభ్యులు గ్రామంలోని విద్య, మౌలిక వసతులు, సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ ఆదర్శంగా నిలుస్తున్నారని ప్రశంసించారు. స్వగ్రామం పట్ల బాధ్యతతో యువత ముందుకు రావడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రతిభను గుర్తించి సత్కరించడం ద్వారా విద్యార్థుల్లో మరింత ఉత్సాహం పెరుగుతుందని, ఇలాంటి కార్యక్రమాలు ప్రతి ఏడాది కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సుంకమ్మ, అప్పన్న, డాక్టర్ టెక్నికల్ నరసింహులు, అశోక్ కుమార్ , లక్ష్మీనారాయణ రెడ్డి, హంగిన్న డి.ఈ., తుమ్మల సుధాకర్, లోకన్న తదితరులు విజేతలకు పురస్కారాలు అందజేశారు. ప్రధానోపాధ్యాయురాలు శేషలంబ మాట్లాడుతూ ఆర్డీఎఫ్ సభ్యులు పాఠశాల అభివృద్ధికి అందిస్తున్న సహకారం అభినందనీయమని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, ఆర్డీఎఫ్ సభ్యులు సురేష్, విద్యా కమిటీ చైర్మన్ రామకృష్ణ, రాజు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజేతలను అభినందించారు. కార్యక్రమం విద్యార్థుల్లో నూతన ఉత్సాహాన్ని నింపడంతో పాటు విద్యకు సమాజం అందిస్తున్న ప్రోత్సాహానికి నిదర్శనంగా నిలిచింది.

## మంత్రి కలెక్టర్ చేతులమీదుగా షైనింగ్ అవార్డు అందుకున్న విద్యార్థి



**పెద్దవడుగూరు,జులై20.అక్షర టైమ్స్:-** పదోతరగతిలో మంచి ప్రతిభ కనబర్చి జిల్లాలోనే అత్యధిక మార్కులు సాదించిన పెద్దవడుగూరులోని కస్తూర్భాగాంధీ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన జయశ్రీకి ప్రభుత్వం షైనింగ్ అవార్డు ప్రకటించి సోమవారం జిల్లా కేంద్రంలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, కలెక్టర్ ఆనంద్ చేతులమీదుగా రావడం పట్ల పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తంచేశారు. రాష్ట్రస్థాయిలో కూడా జయశ్రీ అవార్డును సొంతం చేసుకుని పలువురికి ఆదర్శంగా నిలుస్తోందని ఈసందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ ఉష, ఉపాధ్యాయులు శోభారాణి పలువురు అభినందించారు.

## ఆల్ ఇండియా నీట్ పరీక్షలో ర్యాంకులు సాధించిన ముద్దుబిడ్డలకు పూల శాలవలతో సీల్డ్ ఇచ్చి ఘన సన్మాననించిన నూర్ భాషా ముస్లిం (దూదేకుల) సేవా సంఘం





**తాడిపత్రి,జూలై20.అక్షర టైమ్స్:-(జిల్లా క్రైమ్ రిపోర్టర్ విరశేఖర్ రెడ్డి) :** అనంతపురం జిల్లా తాడపత్రి నియోజకవర్గం తాడపత్రి పట్టణంలో పుట్లూరు రోడ్డు టిటిడి కళ్యాణ మండపం వద్ద నూర్ భాషా ముస్లిం (దూదేకుల) సేవా సంఘం ఆఫీసులో ఆలిండియా నీట్ పరీక్షల్లో ర్యాంకులు సాధించిన ముద్దు బిడ్డలకు పూలమాల శాలవాలతో, షీల్డ్ లను ఇచ్చి ఘనంగా,సన్మానించిన తాడిపత్రి నూర్ భాషా(దూదేకుల) సేవాసంఘం .ప్రెసిడెంట్ డీ.కే.హుస్సేన్ పీరా,సెక్రెటరీ వి.హుస్సేన్ పీరా,ట్రెజరరీ గూడూరు మహబూబ్ సాబ్,గౌరవ సలహాదారులు పద్మ వాణి స్కూల్ నాగ పీరయ్య,గౌరవ అధ్యక్షులు మహమ్మద్ అలీ నసురుద్దీన్,అకౌంట్ మస్తాన్. మహబూబ్ బాషా,టీ. బాబయ్య సంజప్ప, సంఘం ఫక్రుద్దీన్ సూర్య స్కూల్ బాబయ్య. కొటే గంటి నబి రసూల్. సిలార్,పెయింటర్ భాష,మెకానిక్ దస్తగిరి., కడియాల పెద్ద హాజీ, విలేఖరి షేక్షావలి,కాకర్ల హసేన్,ఖాదర్ బాషా,చెక్పోస్ట్ రాజ కుళ్లాయప్ప, మహమ్మద్ రఫీ, అబ్దుల్లా, నజీర్,బొందల దీన్నే పకరుద్దీన్,అబ్దుల్ రజాక్ మీడియా ,బంధుమిత్రులు మరియు కార్యవర్గ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది.

## ఉరవకొండలో నేటి నుంచి ప్రత్యేక ఆధార్ శిబిరాలు

AADHAAR

**ఉరవకొండ,జూలై20.అక్షర టైమ్స్:-** ఉరవకొండ మండలంలోని ప్రజలకు ఆధార్ సేవలను సులభంగా అందించేందుకు ఈ నెల 21 నుంచి 24 వరకు నాలుగు రోజులపాటు ప్రత్యేక ఆధార్ శిబిరాలు నిర్వహించనున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) తెలిపారు. పట్టణంలోని వివేకనంద ప్రైవేట్ స్కూల్, మహేశ్వరి ప్రైవేట్ స్కూల్ మరియు ఉరవకొండ--1 సచివాలయంలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఈ శిబిరాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ శిబిరాల్లో కొత్త ఆధార్ నమోదు, పేరు, చిరునామా, మొబైల్ నంబర్, పుట్టిన తేదీ సవరణలు, 0--15 ఏళ్ల పిల్లల బయోమెట్రిక్ అప్డేట్ సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఆధార్ సేవల కోసం వచ్చే వారు గుర్తింపు, చిరునామా ధ్రువీకరణ పత్రాల అసలు ప్రతులు తప్పనిసరిగా వెంట తీసుకురావాలని సూచించారు. మండల ప్రజలు ఈ ప్రత్యేక శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరారు.

## అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ సుమతి





**గాండ్లపెంట,జులై20.అక్షర టైమ్స్:-** విద్యార్థులు చెడు అలవాట్లకు మారకద్రవ్యాలకు దూరంగా ఉండాలని ఏ ఎస్ఐ సూచించారు స్థానిక ఉన్నత పాఠశాలలో మండలంలోని పాఠశాల విద్యార్థులతో సమావేశం ఏర్పాటు చేసి బాలలు చట్టాలు హక్కులపై అవగాహన కల్పించారు విద్యార్థులు చదువుపై దృష్టి సారించాలన్నారు పదో లో ప్రతిభ చూపినవారికి నగదు బహుమతులు ప్రధానం చేస్తామని చెప్పారు విద్యార్థులు పేదలను గౌరవిస్తూ వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు కొత్త వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎవరైనా చెడుగా ప్రవర్తిస్తే వెంటనే ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ప్రసాద్ జోసెఫ్ అంటోనీ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## కుల వివక్షపై పోరాటమే లక్ష్యం

**ఉరవకొండలో 'సామాజిక శంఖారావం' కరపత్రాల విడుదల**



**ఉరవకొండ,జూలై20.అక్షర టైమ్స్:-** కుల వివక్ష, అంటరానితనం నిర్మూలనతో పాటు దళితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా జిల్లావ్యాప్తంగా సామాజిక ఉద్యమాన్ని చేపట్టనున్నట్లు ప్రజాసంఘాల నాయకులు ప్రకటించారు. ఈ మేరకు ఉరవకొండ మండల కేంద్రంలోని ఇంద్రానగర్లో సోమవారం 'సామాజిక శంఖారావం' కార్యక్రమ కరపత్రాలను విడుదల చేశారు. జూలై 20 నుంచి సెప్టెంబర్ 15 వరకు మండలంలోని అన్ని దళిత కాలనీల్లో అధ్యయన యాత్రలు నిర్వహించి, కుల వివక్ష, స్మశాన స్థలాల కొరత, మౌలిక వసతుల లోపం, విద్య, వైద్యం, ఉపాధి తదితర సమస్యలపై ప్రజలను సమీకరించి పరిష్కారం కోసం ఉద్యమిస్తామని వెల్లడించారు. ఈ సందర్భంగా ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. కృష్ణమూర్తి, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మధుసూదన్, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ముస్తూరు వెంకటేష్, జిల్లా కార్యదర్శి రంగారెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన దశాబ్దాలు గడిచినా సమాజంలో కుల వివక్ష పూర్తిగా తొలగిపోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మహాత్మా జ్యోతిరావు పూలే, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, నారాయణ గురు, పెరియార్ రామస్వామి, గుర్రం జాషువా, పుచ్చలపల్లి సుందరయ్య వంటి మహనీయుల ఆశయాల సాధన కోసం ప్రజలను చైతన్యపరుస్తామని తెలిపారు. జస్టిస్ పున్నయ్య కమిషన్, కోనేరు రంగారావు కమిషన్ సిఫార్సులను అమలు చేయాలని, జీవో-1235ను వెంటనే అమలు చేసి దళితులకు స్మశాన భూములు కల్పించాలని, ఎస్సీ-ఎస్టీ సబ్ప్లాన్ నిధులను సమర్థంగా వినియోగించాలని, బ్యాక్లాగ్ పోస్టులు భర్తీ చేయాలని, దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించేలా రాజ్యాంగ సవరణ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సిద్ధప్ప, శీనప్ప, లక్ష్మీదేవి, రేణుకమ్మ, రామాంజినమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఊరట హైటెన్షన్ లైన్ల బాధితులకు పరిహార చెక్కుల పంపిణీ

**ఇచ్చిన మాట నిలబెట్టిన పరిటాల శ్రీరామ్ 72 గంటల్లో రైతులకు పరిహారం**



**ముదిగుబ్బ,జులై20.అక్షర టైమ్స్:-** సత్యసాయి జిల్లా ముదిగుబ్బ మండలం మలకవేముల లో ఇన్చార్జి శ్రీ పరిటాల శ్రీరామ్ చొరవతో, హైటెన్షన్ విద్యుత్ లైన్ల నిర్మాణం వల్ల భూములు ప్రభావితమైన రైతులకు కేవలం 72 గంటల్లోనే పరిహార చెక్కులు పంపిణీ చేశారు. ఇటీవల రైతులు-విద్యుత్ శాఖ అధికారుల మధ్య జరిగిన సమావేశంలో రైతుల సమస్యలను పరిటాల శ్రీరామ్ అధికారుల దృష్టికి తీసుకెళ్లి, పరిహారం చెల్లింపుల్లో జాప్యం లేకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో ఇచ్చిన హామీ మేరకు అధికారులు వేగంగా స్పందించి, మూడు రోజుల వ్యవధిలోనే అర్హులైన రైతులకు పరిహార చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా డి. లక్ష్మీనారాయణమ్మ, రంగారెడ్డి, బొజ్జ రామకృష్ణలకు పరిహార చెక్కులు పంపిణీ చేశారు. అలాగే టవర్ నెం. 64కు సంబంధించిన భూ యజమాని శివారెడ్డి, టవర్ నెంబర్లు 65, 66కు సంబంధించిన భూ యజమానులు డి. లక్ష్మీనారాయణమ్మ మరియు బొజ్జ రామకృష్ణలకు సంబంధించిన పరిహారాన్ని అందజేశారు. పరిహారం అందుకున్న రైతులు మాట్లాడుతూ, తమ సమస్యపై వెంటనే స్పందించి, ఇచ్చిన మాట ప్రకారం 72 గంటల్లోనే పరిహారం అందేలా కృషి చేసిన పరిటాల శ్రీరామ్కు కృతజ్ఞతలు తెలిపారు. రైతుల పట్ల ఆయన చూపిన చొరవ, అధికారులతో సమన్వయం చేసి సమస్యను వేగంగా పరిష్కరించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముదిగుబ్బ మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు తుమ్మల మనోహర్, మండల ప్రధాన కార్యదర్శి నరసింహులు, బండి మల్లికార్జున, గుత్తా కార్తీక్ నాయుడు, మదాసు గంగాధర్, గుర్రంకొండ బాబ్జాన్ తదితర తెలుగు దేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## హైటెన్షన్ విద్యుత్ లైన్లపై రైతుల ఆందోళన నష్టపరిహారం పెంపు కోరుతూ జేసీని కలిసిన రైతులు

**2022 ధరలు కాదు.. ప్రస్తుత భూముల విలువ ఆధారంగా పరిహారం ఇవ్వాలి**

**విద్యుత్ లైన్ల కారణంగా నష్టపోయిన రైతులకు పెరిగిన పరిహారం కోరుతూ వినతి**



**ముదిగుబ్బ,జులై20.అక్షర టైమ్స్:-** శ్రీ సత్యసాయి జిల్లా ముదిగుబ్బ మండలం సానేవారిపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఏర్పాటు చేస్తున్న 132 కేవీ హైటెన్షన్ విద్యుత్ లైన్ల వల్ల ప్రభావితమవుతున్న రైతులు తమకు చెల్లించే నష్టపరిహారాన్ని పెంచాలని కోరుతూ సోమవారం జిల్లా జాయింట్ కలెక్టర్ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ, ప్రస్తుతం అధికారులు 2022 సంవత్సరానికి సంబంధించిన భూముల విలువ ఆధారంగా నష్టపరిహారం నిర్ణయిస్తున్నారని, అయితే గత కొన్నేళ్లలో భూముల మార్కెట్ విలువ గణనీయంగా పెరిగినందున ప్రస్తుత మార్కెట్ ధరల ప్రకారం నష్టపరిహారం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. హైటెన్షన్ విద్యుత్ లైన్లు వ్యవసాయ భూముల మీదుగా వెళ్లడం వల్ల భూమి వినియోగంపై శాశ్వత పరిమితులు ఏర్పడతాయని, భవిష్యత్తులో సాగు, నిర్మాణాలు, ఇతర అవసరాలకు ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులకు తగిన న్యాయం జరిగేలా ప్రభుత్వం ప్రత్యేకంగా పరిశీలించి నష్టపరిహారం పెంచాలని జాయింట్ కలెక్టర్ను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ ముదిగుబ్బ మండల అధ్యక్షుడు తుమ్మల మనోహర్, బీజేపీ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు సోమల ప్రకాష్ నాయుడు, ధర్మవరం సింగిల్ విండో డైరెక్టర్ రామాంజనేయులు, బండి మల్లికార్జున, గుత్తా కార్తీక్ నాయుడు, తోలేట్ ఆదినారాయణ రెడ్డి, మదాసు గంగాధర్, మదాసు హేమంత్ కుమార్, మల్లెల నారాయణస్వామితో పాటు పలువురు రైతులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# తొండపాడు గ్రామంలో పోలీసుల ఆధ్వర్యంలో ప్రజలకు చట్టాలపై అవగాహన కార్యక్రమం

**మాదకద్రవ్యాలు, మహిళలు-పిల్లల రక్షణ, సైబర్ నేరాలు,రోడ్డు భద్రతపై కీలక సూచనలు**

**గుత్తి,జూలై20.అక్షర టైమ్స్:-** అనంతపురం జిల్లా పోలీసు సూపరింటెండెంట్ . జగదీశ్ , ఆదేశాల మేరకు, గుంతకల్ ఉపవిభాగ పోలీసు అధికారి శ్రీనివాస్ పర్యవేక్షణలో, గుత్తి మండలం తొండపాడు గ్రామంలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలకు మాదకద్రవ్యాల (గంజాయి) వినియోగం వల్ల కలిగే ఆరోగ్యపరమైన మరియు చట్టపరమైన పరిణామాలు, మహిళలపై జరిగే నేరాలు, పిల్లలపై జరిగే నేరాలు, పిల్లలను లైంగిక నేరాల నుండి రక్షించే చట్టం (పోక్సో చట్టం -- 2012), బాల్య వివాహాల నిషేధ చట్టం -- 2006, సైబర్ నేరాల నుంచి రక్షణ, రోడ్డు భద్రతా నియమాలు, అలాగే స్త్రీ రక్ష మొబైల్ యాప్ వినియోగంపై సమగ్రంగా అవగాహన కల్పించారు.మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, అపరిచితుల ఫోన్ కాల్స్, సందేశాలు, ఇంటర్నెట్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, బ్యాంకు వివరాలు,





ఓటీపీలు, రహస్య సమాచారాన్ని ఎవరికీ వెల్లడించవద్దని సూచించారు. బాల్య వివాహాలను అరికట్టడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, మహిళలు మరియు చిన్నారులపై జరిగే నేరాలను గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.ప్రతి కుటుంబం ఈ అవగాహన సందేశాలను తమ కుటుంబ సభ్యులకు, యువతకు తెలియజేసి సమాజంలో చట్టాల పట్ల గౌరవం, బాధ్యత మరియు భద్రతా చైతన్యం పెంపొందించేందుకు సహకరించాలని పోలీసు అధికారులు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా గుత్తి పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ రామారావు. మాట్లాడుతూ, ప్రజల సహకారంతోనే నేరాలను సమర్థవంతంగా అరికట్టడం సాధ్యమవుతుందని తెలిపారు. మాదకద్రవ్యాల విక్రయం, మహిళలు లేదా చిన్నారులపై నేరాలు, సైబర్ మోసాలు లేదా ఇతర చట్ట విరుద్ధ కార్యకలాపాల గురించి సమాచారం తెలిసిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్ కు తెలియజేయాలని సూచించారు.

# ప్రతి వర్గం అభివృద్ధే లక్ష్యం ముస్లిం మైనార్టీ షాదీ ఖానాకు ఆధునిక హంగులు

**కదిరిలో శరవేగంగా సుందరీకరణ పనులు**

**నాణ్యతకు పెద్దపీట**

**మైనార్టీ కుటుంబాలకు ఆత్మీయ వేదికగా తీర్చిదిద్దుతున్నాం: ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్**

**కదిరి,జూలై20.అక్షర టైమ్స్:-** కదిరి నియోజకవర్గంలో ప్రతి వర్గం సమాన అభివృద్ధే తన లక్ష్యమని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ స్పష్టం చేశారు. ముస్లిం మైనార్టీ సోదర, సోదరీమణుల సామాజిక, సాంస్కృతిక అవసరాలను దృష్టిలో ఉంచుకుని కదిరిలోని ముస్లిం మైనార్టీ ఫంక్షన్ హాల్ (షాదీ ఖానా)ను అత్యాధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం సుందరీకరణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని, పనుల్లో నాణ్యతకు ఏమాత్రం రాజీ పడకుండా అధికారులు, కాంట్రాక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. షాదీ ఖానా కేవలం ఒక భవనం మాత్రమే కాదని, ముస్లిం మైనార్టీ కుటుంబాల ఆనందాలు, వివాహ వేడుకలు, శుభకార్యాలు, సామాజిక కార్యక్రమాలకు ఆత్మీయ వేదికగా నిలిచేలా తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని విశాలమైన హాలు, ఆధునిక సౌకర్యాలు, మెరుగైన విద్యుత్, తాగునీటి వసతులు, పరిశుభ్రమైన పరిసరాలు, అందమైన



ప్రాంగణం, మెరుగైన డ్రైనేజీ, పార్కింగ్ వంటి అన్ని అంశాలను సమగ్రంగా అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. మైనార్టీ సంక్షేమం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన ప్రాధాన్యతల్లో ఒకటని ఎమ్మెల్యే కందికుంట పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ప్రభుత్వం అన్ని వర్గాలకు సమాన ప్రాధాన్యం ఇస్తూ సంక్షేమం, అభివృద్ధిని సమాంతరంగా ముందుకు తీసుకెళ్తోందన్నారు. కదిరి నియోజకవర్గంలో కూడా అదే స్ఫూర్తితో ప్రతి గ్రామం, ప్రతి వార్డు, ప్రతి వర్గానికి అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. ముస్లిం మైనార్టీ ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా మెరుగైన ఫంక్షన్ హాల్ కోసం ఎదురుచూస్తున్నారని, వారి ఆకాంక్షలకు అనుగుణంగా ఈ షాదీ ఖానాను అందరికీ ఆదర్శంగా నిలిచే విధంగా తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. ఈ పనులు పూర్తయిన తర్వాత మైనార్టీ కుటుంబాలు తమ శుభకార్యాలను సౌకర్యవంతంగా నిర్వహించుకునే అవకాశం కలుగుతుందని, సామాజిక ఐక్యతకు కూడా ఇది ప్రతీకగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం చేపడుతున్న ప్రతి అభివృద్ధి కార్యక్రమంలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని ఎమ్మెల్యే కందికుంట ప్రసాద్ అన్నారు. ప్రజలు తనపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకునేలా అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో ఏ ఒక్క వర్గం కూడా వెనుకబడకుండా అందరికీ సమాన అవకాశాలు, మెరుగైన మౌలిక వసతులు, నాణ్యమైన సేవలు అందించడమే తన బాధ్యతగా భావిస్తున్నట్లు స్పష్టం చేశారు. ప్రజల ఆశీస్సులు, సహకారమే తనకు మరింత బలాన్నిస్తాయని, కదిరిని అన్ని రంగాల్లో ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు నిరంతరం శ్రమిస్తానని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పేర్కొన్నారు. ఆయన చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, మైనార్టీ సంక్షేమానికి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యాన్ని అభినందించారు.

# ముదిగుబ్బలో పోలీసుల ప్రత్యేక తనిఖీలు డ్రంక్ అండ్ డ్రైవ్,బహిరంగ మద్యం సేవపై కఠిన చర్యలు

**ఏడుగురిపై కేసులు నమోదు..**

**ఇద్దరికి రూ.10 వేల చొప్పున, ఐదుగురికి రూ.1,000 చొప్పున జరిమానా**

**ముదిగుబ్బ,జూలై20.అక్షర టైమ్స్:-** ముదిగుబ్బ అర్బన్ పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ, రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా పోలీసులు చేపట్టిన ప్రత్యేక తనిఖీలలో మద్యం సేవించి వాహనాలు నడిపిన ఇద్దరిపై, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ ప్రజలకు అసౌకర్యం కలిగించిన మరో ఐదుగురిపై చట్టపరమైన చర్యలు తీసుకున్నట్లు ముదిగుబ్బ అర్బన్ సి ఐ శివరాముడు తెలిపారు. జూలై 19న నిర్వహించిన ప్రత్యేక తనిఖీలలో మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారికి బ్రెత్ అనలైజర్ పరీక్ష నిర్వహించగా మద్యం సేవించినట్లు నిర్ధారణ కావడంతో కేసులు నమోదు చేసి న్యాయస్థానం ఎదుట హాజరుపరిచారు. కోర్టు ప్రతి ఒక్కరికి రూ.10,000 చొప్పున జరిమానా విధించింది. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ముదిగుబ్బకు చెందిన పులేటి నరేంద్ర (26), మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని షహడోల్‌కు చెందిన అజయ్ కోల్ (23)పై చర్యలు తీసుకున్నారు. అదేవిధంగా బహిరంగ ప్రదేశంలో మద్యం సేవిస్తూ ప్రజలకు అసౌకర్యం కలిగిస్తున్న జుటూరు ప్రతాప్ రెడ్డి (66), జుటూరు చిన్న నాగిరెడ్డి (65), జుటూరు రవిశంకర్ రెడ్డి (51) వీరు ముగ్గురూ బుక్కపట్నం మండలం గునిపల్లి గ్రామానికి చెందిన వారు -- అలాగే ముదిగుబ్బకు చెందిన నరేష్ రెడ్డి (32), ఆనంద్ రాజ్ (53)లను పోలీసులు అదుపులోకి తీసుకుని కేసులు నమోదు చేశారు. అనంతరం వారిని న్యాయస్థానం ఎదుట హాజరుపరచగా, ఒక్కొక్కరికి రూ.1,000 చొప్పున జరిమానా విధించబడింది. ఈ సందర్భంగా ముదిగుబ్బ అర్బన్ సీఐ శివరాముడు మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని, అమాయకుల ప్రాణాలకు ముప్పు ఏర్పడుతుందని తెలిపారు. అలాగే బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం చట్టరీత్యా నేరమని, ఇది శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తుందని పేర్కొన్నారు. ప్రజలందరూ ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడపకుండా ఉండాలని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం మానుకోవాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించే




వారిపై భవిష్యత్తులో కూడా ఇలాంటి ప్రత్యేక తనిఖీలు కొనసాగిస్తూ కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# కేకాతిలో తాగునీటి కోసం మహిళల ఆందోళన

**ఖాళీ బిందెలతో రోడ్డెక్కిన గ్రామస్తులు**

**ట్యాంకర్లతో నీటి సరఫరాకు హామీ**





**గుడిబండ,జూలై20.అక్షర టైమ్స్:-** గుడిబండ మండల పరిధిలోని కేకాతి గ్రామంలో తాగునీటి సమస్య తీవ్రరూపం దాల్చడంతో గ్రామ మహిళలు, గ్రామస్తులు సోమవారం ఆందోళనకు దిగారు.గత 20 రోజులుగా గ్రామంలో తాగునీరు అందక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తూ కేకాతి క్రాస్--అమరాపురం--మడకశిర ప్రధాన రహదారిపై ఖాళీ బిందెలతో బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ గ్రామంలోని మోటార్ పంప్‌సెట్లను వెంటనే మరమ్మతులు చేసి తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు.సమస్య పరిష్కారం అయ్యే వరకు ఆందోళన కొనసాగిస్తామని హెచ్చరించారు.రాస్తారోకో కారణంగా కొంతసేపు వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.సమాచారం అందుకున్న మాజీ సర్పంచ్, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి శ్రీనాథ్ మూర్తి సంఘటన స్థలానికి చేరుకుని ఆందోళన చేస్తున్న గ్రామస్తులతో మాట్లాడారు. అనంతరం సంబంధిత అధికారులతో ఫోన్‌లో చర్చించి, తక్షణమే గ్రామానికి తాగునీరు అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. శాశ్వత పరిష్కారం లభించే వరకు ట్యాంకర్ల ద్వారా తాగునీటి సరఫరా చేస్తామని మహిళలకు భరోసా ఇచ్చారు.దీంతో మహిళలు, గ్రామస్తులు తమ ఆందోళనను విరమించారు. గ్రామంలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని వారు అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో మహిళలు నరసమ్మ, లక్ష్మమ్మ, మంజమ్మ, హనుమక్క, మీనాక్షమ్మ, శకుంతల, ముద్దగంగమ్మ, కదురమ్మతో పాటు గ్రామస్తులు మాలింగప్ప, బాలకృష్ణ, కృష్ణమూర్తి, నరేష్, శివకుమార్, సన్న లింగప్ప, బసవరాజ్, ఆనంద్ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బాలరాజుకు అండగా గుడిబండ పాత్రికేయులు

**సీఐ నాగేంద్రపై చర్యలకు డిమాండ్**

**తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పణ**

**పాత్రికేయుల హక్కుల పరిరక్షణకు పిలుపు**



**గుడిబండ,జూలై20.అక్షర టైమ్స్:-** గాండ్లపెంట మండలానికి చెందిన నేటి దినపత్రిక సూర్య విలేకరి బాలరాజుపై కదిరి రూరల్ సీఐ నాగేంద్ర అసభ్య పదజాలంతో దూషిస్తూ, భయభ్రాంతులకు గురిచేసే విధంగా అనుచిత వ్యాఖ్యలు చేశారనే ఆరోపణల నేపథ్యంలో గుడిబండ మండల ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తూ సోమవారం గుడిబండ తహశీల్దార్ కళ్యాణ్ చక్రవర్తికి వినతిపత్రం సమర్పించి, సంబంధిత అధికారుల ద్వారా సీఐ నాగేంద్రపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ సందర్భంగా పాత్రికేయులు మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో మీడియా కీలక పాత్ర పోషిస్తుందని, ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం, వాస్తవాలను వెలుగులోకి తీసుకురావడం పాత్రికేయుల బాధ్యత అని పేర్కొన్నారు. అలాంటి బాధ్యతలు నిర్వహిస్తున్న విలేకరులను బెదిరించడం, అసభ్య పదజాలంతో దూషించడం, విధులకు ఆటంకం కలిగించడం వంటి చర్యలు తీవ్రంగా ఖండించాల్సిన విషయమని తెలిపారు.ప్రజాస్వామ్యానికి నాలుగో స్థంభంగా భావించే మీడియాపై ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు.విధి నిర్వహణలో ఉన్న పాత్రికేయుల గౌరవాన్ని కాపాడాలని, పాత్రికేయులపై అనుచితంగా ప్రవర్తించే అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం ద్వారా ఇలాంటి సంఘటనలకు అడ్డుకట్ట వేయాలని విజ్ఞప్తి చేశారు.తాము వ్యక్తిగతంగా ఎవరికీ వ్యతిరేకం కాదని, అయితే పాత్రికేయుల హక్కులు, స్వేచ్ఛ, భద్రతకు భంగం కలిగించే చర్యలను మాత్రం ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. ఈ ఘటనపై జిల్లా ఉన్నతాధికారులు స్పందించి నిష్పక్షపాత విచారణ నిర్వహించి తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు.అనంతరం తహశీల్దార్ కళ్యాణ్ చక్రవర్తికి వినతిపత్రం అందజేసి, సంబంధిత అధికారుల దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో గుడిబండ మండల పాత్రికేయుల సంఘం అధ్యక్షులు షబ్బీర్, నాగరాజు, శ్రీధర్, శివన్న, తిమ్మన్న, దేవరాజు, గోవిందరాజు, రంగధామ, అంజన్‌రాయుడు, రఘు తదితర ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు పాల్గొన్నారు.

# పిఎండిఎస్ విధానంపై అవగాహన కల్పిస్తున్న ఏవో




**గాండ్లపెంట,జూలై20.అక్షర టైమ్స్:-** ఎల్ నీ నో పరిస్థితులకు అనుగుణంగాపిఎండిఎస్ విధానం పాటించడంతో రైతులకు మేలు కలుగుతుందని ఏవో షాదాబ్ అన్నారు సోమవారం మండల పరిధిలోని వేపరాల గ్రామంలో రైతులకు విత్తన గుళికల విధానంపై అవగాహన కల్పించారు ద్వారా మొక్కల శాతం పెరగడంతో పాటు పంట దిగుబడి అధికమవుతుందన్నారు వర్ష బావ ప్రతికూల పరిస్థితులకును ఎదుర్కోనందుకు సీఎం డి ఏస్ విధానం ఉపయోగకరమందున్నారు అనంతరం నారాయణరెడ్డి పొలంలో విత్తన గుళికలతో పంట సాగు చేశారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ నరసింహులు ఎంపీడీవో రామకృష్ణ ఎన్ ఎఫ్ దామోదర్ రెడ్డి ఉద్యాన శాఖ అధికారి స్వర్ణ జి హెచ్ ఏ ధనలక్ష్మి సిబ్బంది పాల్గొన్నారు

# మడకశిర కమిషనర్‌గా రవిబాబు బాధ్యతల స్వీకారం

**నగర అభివృద్ధే లక్ష్యం: కమిషనర్ రవిబాబు**




**మడకశిర,జూలై20.అక్షర టైమ్స్:-** మడకశిర నగర పంచాయతీ మున్సిపల్ కమిషనర్‌గా రవిబాబు సోమవారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. కార్యాలయంలో బాధ్యతలు చేపట్టిన అనంతరం అధికారులు, సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా కమిషనర్ రవిబాబు మాట్లాడుతూ, నగర పంచాయతీ పరిధిలో పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, మౌలిక వసతుల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు పారదర్శకంగా అందించేందుకు కృషి చేస్తామని, ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.నగర అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది సహకారంతో సమన్వయంగా పనిచేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కట్టుబడి ఉంటామని కమిషనర్ రవిబాబు తెలిపారు.

# 102 అర్జీలకు జిల్లా ఎస్పీ స్పందన

**ప్రతి ఫిర్యాదుపై సమగ్ర విచారణ: ఎస్. సతీష్ కుమార్**

**అలసత్వం వద్దు గడువులోగా పరిష్కరించాలని అధికారులకు ఆదేశం**



**పుట్టపర్తి,జూలై20.అక్షర టైమ్స్:** ప్రజలకు సత్వర న్యాయం అందించడమే పోలీసు శాఖ లక్ష్యమని శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ ఐపీఎస్ తెలిపారు. జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి వచ్చిన బాధితుల నుంచి 102 ఫిర్యాదులు స్వీకరించారు.ప్రతి ఫిర్యాదుదారుతో స్వయంగా మాట్లాడి సమస్యలను తెలుసుకున్న ఎస్పీ, అందిన ప్రతి అర్జీపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి చట్టపరిధిలో న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజల ఫిర్యాదులను నిర్ణీత గడువులో పరిష్కరించాలని, విచారణలో పారదర్శకత పాటించాలని, ఒకే సమస్యపై ప్రజలు మళ్లీ మళ్లీ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి రాకుండా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా భూ వివాదాలు, కుటుంబ కలహాలు, దాంపత్య సమస్యలు, ఆన్‌లైన్ మోసాలు తదితర అంశాలపై ఫిర్యాదులు అందినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో డీటీఆర్‌బీ సీఐ లక్ష్మీకాంత్ రెడ్డి, ఎయిర్‌పోర్ట్ సీఐ బొజ్జప్ప, లీగల్ అడ్వైజర్ సాయినాథ్ రెడ్డి, జిల్లా పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతిభకు ప్రభుత్వ ప్రోత్సాహం

**'షైనింగ్ స్టార్స్-2026'తో 240 మంది విద్యార్థులకు సన్మానం**

**రూ.20 వేల నగదు, మెడల్, ప్రశంసాపత్రాల ప్రదానం**







**పుట్టపర్తి,జూలై20.అక్షర టైమ్స్:-** విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ అన్నారు. పుట్టపర్తిలో నిర్వహించిన జిల్లా స్థాయి 'షైనింగ్ స్టార్స్ అవార్డ్స్--2026' కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డితో కలిసి 240 మంది ప్రతిభావంతులైన పదో తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులకు మెడల్, ప్రశంసాపత్రం, రూ.20 వేల నగదు చెక్కులను అందజేశారు.మంత్రి మాట్లాడుతూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో ప్రతిభను ప్రోత్సహించే కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. జిల్లాను విద్యా రంగంలో అగ్రస్థానాలకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. డొక్కా సీతమ్మ పథకం, తల్లికి వందనం, మెగా డీఎస్సీ, పరిశ్రమల ఏర్పాటు ద్వారా విద్య, ఉపాధికి పెద్దపీట వేస్తున్నట్లు చెప్పారు.జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యలో తీసుకొచ్చిన సంస్కరణల వల్లే జిల్లాలో మెరుగైన ఫలితాలు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు. విద్యార్థులు తమ పునాదులను బలోపేతం చేసుకుంటే ఏ రంగంలోనైనా రాణించగలరని, తల్లిదండ్రులు బాల్య వివాహాలకు దూరంగా ఉండి పిల్లల చదువుకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం ద్వారా మరింత మంది విద్యార్థులకు స్ఫూర్తి లభిస్తుందని తెలిపారు. మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి కష్టపడితే అసాధ్యమేమీ లేదని, లక్ష్యంతో ముందుకు సాగాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.

## మా సమస్యలు పరిష్కరించేంత వరకు మా పోరాటాలు ఆగవు : ధర్మవరం దస్తావేజు లేఖరులు





**ధర్మవరం,జులై20.అక్షర టైమ్స్:–** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దస్తావేజు లేఖరుల సంక్షేమ సంఘం ఆదేశాల మేరకు ధర్మవరంలోని దస్తావేజులేఖరులు జులై 20వ తేదీ నుండి 31వ తేదీ వరకు (12 రోజులు) నిరవధిక పెన్డౌన్ కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు తమ నిరసన గలన్ని పట్టణంలోని సబ్ రిజిస్టర్ కార్యాలయం వద్ద అధ్యక్షులు కే. జావీద్, కార్యదర్శి జూటూరు మహేంద్ర ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు.వారు మాట్లాడుతూ ప్రభుత్వం వారు రిజిస్ట్రేషన్ శాఖకు సంబంధించిన సేవలతో పాటు కచ్చిదారుల స్వంత వ్యవహారమైన దస్తావేజుల తయారీ విధానమును కూడా రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాలకు అప్పగిస్తూ జారీచేసిన జీవో నెంబర్ 396 ను వ్యతిరేకిస్తూ ఈ పెన్డౌన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. మా సమస్యలు పరిష్కరించేంతవరకు మా పోరాటాలు ఆపమని తెలిపారు. కావున కక్షిదారులు మాతో సహకరించవలసిందిగా వారు కోరారు. ఈ పెన్డౌన్ కార్యక్రమంలో దాదాపు 41 మంది దాకా దస్తావేజులు పాల్గొన్నారు.

## స్కానింగ్ సెంటర్ల ఆకస్మిక తనిఖీ చేసిన డిప్యూటీ డిఎంహెచ్ ఓ.భాగ్యలక్ష్మి





**ధర్మవరం,జులై20.అక్షర టైమ్స్:–** పట్టణంలోని స్కానింగ్ సెంటర్ లను ఆకస్మికంగా డిప్యూటీ డిఎం అండ్ హెచ్ వో డాక్టర్ భాగ్యలక్ష్మి, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ విజయ్ కుమార్ లు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రతి ఒక్క స్కానింగ్కు రెఫరెల్ స్లిప్ ఉండాలని లేకపోతే స్కానింగ్ చేయరాదని స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులకు సూచించారు. ప్రతి స్కానింగ్ సెంటర్లో పీసీపీఎన్డీటీ యాక్ట్ పోస్టర్లు అందరికి కనిపించేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ధరల పట్టిక డిస్ప్లేలో ఉంచాలన్నారు. ఎక్కడైనా లింగ నిర్ధారణ చేస్తే వారిపై చట్టరిత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అల్ట్రా సౌండ్ స్కాన్ సెంటర్లు, క్లినికల్ ల్యాబ్లలో ఎక్కడైనా లింగ నిర్ధారణ చేసినట్లు రుజువైతే క్రిమినల్ కేసులతోపాటు సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో కమ్యూనిటీ ఆర్గనైజర్ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## భాష్యం విద్యాసంస్థల్లో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు



**అనంతపురం,జూలై20.అక్షర టైమ్స్:–** అనంతపురం పట్టణంలో హౌసింగ్ బోర్డ్ నందు గల భాష్యం పాఠశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు కనుల పండుగ జరిగాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ బాలకృష్ణ మాట్లాడుతూ పాఠశాల విద్యాభ్యాసం ప్రతి ఒక్కరి జీవితంలో మరువలేనిదని పాఠశాలలో పాఠశాలలో స్నేహితులు ఉపాధ్యాయులు జీవితంలో తీపి గుర్తులని వారిని జీవితకాలం గుర్తుంచుకోవాలని పాఠశాలలో మాత్రమే గురువులు దగ్గరుండి విద్యాబుద్ధులు నేర్పుతారని చిన్నతనంలోనే సంస్కారం మంచి అలవాట్లు మంచి నడవడిక నేర్చుకోవాలని ప్రతి ఒక్కరి జీవితంలో పాఠశాల విద్యాభ్యాసం పునాది లాంటిదని ఆయన పిల్లలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో చిన్నారుల నృత్య ప్రదర్శనలు చూపరులను మంత్రముగ్ధుల్ని చేశాయి. సాంస్కృతిక కార్యక్రమాల తర్వాత ఎస్పీఎల్, ఏఎస్పీఎల్, హెడ్ బాయ్, హెడ్ గర్ల్ చేత ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో భాష్యం విద్యాసంస్థల చైర్మన్ రామకృష్ణ, వైస్ చైర్మన్ హనుమంతరావు, మేనేజింగ్ డైరెక్టర్ సాకేత్రామ్, అనంతపురం జిల్లా జెడ్ఈఓ రవివర్మ, ప్రిన్సిపల్ బాలకృష్ణ, హెచ్ఎం, సిబ్బంది, విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని ఉత్సాహంగా ఉల్లాసంగా నృత్య ప్రదర్శనలతో కోలాహలంగా జరుపుకున్నారు.

# బీఎన్ రెడ్డి పేరే పెట్టాలె..



'గోదావరి నీళ్లను చూసేంతవరకు నిద్రాహారాలు మానేస్తా' ఇది కేవలం రాజకీయ నినాదం కాదుబీ ఉమ్మడి నల్లగొండ జిల్లా కరువు కాటకంలో చిక్కుకున్న లక్షలాది ప్రజల పక్షాన మాజీ ఎంపీ భీంరెడ్డి నరసింహారెడ్డి (బి.ఎన్.రెడ్డి) బలిదానానికి సిద్ధమై చేసిన దీక్ష. ఆయన గుండెల్లో నిప్పులా రగిలిన ఆ పోరాట జ్వాల, ఈరోజు రాజకీయ పన్నాగాల ముందు మసకబారుతుండటం చరిత్రకు సిగ్గుచేటు. బి.ఎన్.రెడ్డి కేవలం ఒక రాజకీయ నాయకుడు కాదుబీ ఆయన ప్రజా జీవితంలో నిబద్ధతకు ఒక పాఠ్యపుస్తకం. ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తొలి ఎన్నికల్లో సూర్యాపేట ఎమ్మెల్యేగా మొదలుపెట్టి, నాగారం ఎమ్మెల్యేగా, ఆ తర్వాత మూడుసార్లు (మొత్తం 17 ఏండ్లు) మిర్యాలగూడ ఎంపీగా పనిచేసిన ఆయన ప్రస్థానం సేవకు, పోరాటానికి అంకితం చేయబడింది. తొలి దశ తెలంగాణ ఉద్యమ ప్రభంజనంలోనూ నిలిచి, గెలిచి తనదైన ముద్ర వేసుకున్నారు. తరిమెల నాగిరెడ్డి సభాపక్ష నాయకుడిగా రాజీనామా చేసిన వేళ ఆ పాత్రను భుజాన వేసుకొని ఆయన చేసిన కృషి.. నిజాయితీకి రాజీ లేదని నిరూపించింది. పదవులు తాత్కాలికమని, ప్రజా సమస్యల పరిష్కారాలు శాశ్వతమని నమ్మిన ఆయన.. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు (ఎస్సారెస్పీ) రెండో దశ ద్వారా 4.40 లక్షల ఎకరాలకు నీళ్లు అందించాలనే లక్ష్యాన్ని తన జీవిత పరమావధిగా పెట్టుకున్నారు. పోరాటానికి ప్రామాణికం: నీటి కోసం నెరపిన ప్రజాపోరాటాలు, రాసిన ప్రతిపాదనలు, పత్రాల్లో దాగిన వేదన గోదావరి జలాల సాధనలో ఆయన చేసిన పోరాటం కేవలం సభల్లో మాట్లాడిన మాటలు కాదు, అది అధికారిక పత్రాల్లో, లెక్కల్లో నిక్షిప్తమై ఉంది.

## మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశాలతో
## సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహంలో హరీష్ బాబు తనిఖీ

విద్యార్థుల
సమస్యలకు తక్షణ పరిష్కారం.. హాస్టల్ను
సందర్శించిన హరీష్ బాబు
సమస్య తెలుసుకున్నారు - అధికారులను కదిలించారు..
గంటల్లోనే పరిష్కారం చూపించారు





**ధర్మవరం,జూలై20.అక్షర టైమ్స్:–** రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ ఆదేశాలు, సూచన మేరకు ఆయన నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు, స్థానిక సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహాన్ని సందర్శించి విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను క్షుణ్ణంగా పరిశీలించారు.హాస్టల్లో విద్యార్థులకు అందిస్తున్న భోజన నాణ్యత, తాగునీటి సదుపాయం, పరిశుభ్రత, వసతి గదుల పరిస్థితి, మరుగుదొడ్ల నిర్వహణ, విద్యుత్ సరఫరా, మౌలిక వసతులు తదితర అంశాలను పరిశీలించి విద్యార్థులతో నేరుగా మాట్లాడారు. హాస్టల్లో ఎలాంటి సమస్యలు ఉన్నా నిర్భయంగా తెలియజేయాలని సూచించారు. విద్యార్థులు, హరీష్ బాబు కి తమ సమస్యలను వివరించారు. హాస్టల్ ఆవరణలో ఉన్న చెట్ల కొమ్మలు విద్యుత్ తీగలపై పడటంతో తరచూ విద్యుత్ అంతరాయాలు ఏర్పడుతున్నాయని, ముఖ్యంగా రాత్రి సమయంలో చదువుకునే విద్యార్థులకు తీవ్ర అసౌకర్యం కలుగుతోందని తెలిపారు. విద్యార్థుల సమస్యను అత్యంత ప్రాధాన్యంగా తీసుకున్న హరీష్ బాబు వెంటనే స్పందించారు. అనంతరం ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో ఎస్సీ వెల్ఫేర్ ఆఫీసర్, బీసీ వెల్ఫేర్ హాస్టల్ వార్డెన్, ఎస్సీ మరియు ఎస్టీ వెల్ఫేర్ హాస్టల్ల వార్డెన్లతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా హాస్టళ్లలో అన్ని మౌలిక వసతులు కల్పించాలని, సమస్యలు వచ్చిన వెంటనే పరిష్కరించే విధంగా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. అదేవిధంగా విద్యుత్ శాఖ అధికారులతో హరీష్ బాబు నేరుగా ఫోన్లో మాట్లాడి హాస్టల్లో నెలకొన్న విద్యుత్ సమస్యను వివరించి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. హరీష్ బాబు సూచనలకు స్పందించిన విద్యుత్ శాఖ అధికారులు వెంటనే సిబ్బందిని పంపించి, విద్యుత్ తీగలపై పడిన చెట్ల కొమ్మలను గంటల వ్యవధిలోనే తొలగించారు. దీంతో హాస్టల్లో విద్యుత్ సరఫరా సజావుగా పునరుద్ధరించబడింది. సమస్యను వెంటనే పరిష్కరించిన హరీష్ బాబు కి విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యార్థుల విద్య, ఆరోగ్యం, సంక్షేమానికి రాష్ట్ర మంత్రి సత్యకుమార్ యాదవ్ అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని, వారి ఆదేశాల మేరకు హాస్టళ్లలో ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామని హరీష్ బాబు తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతి, సురక్షితమైన వాతావరణం, అవసరమైన అన్ని సౌకర్యాలు అందేలా నిరంతరం పర్యవేక్షణ కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు.

## జీవో నెంబర్ 396 వెంటనే రద్దు చేయాలని డాక్యుమెంట్ రైటర్ల నిరసన





**చెన్నేకొత్తపల్లి,జూలై20.అక్షర టైమ్స్:–** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రిజిస్ట్రేషన్ శాఖ నందు జి ఓ నెంబర్ 396 ద్వారా ప్రవేశపెట్టబోతున్న రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాల వలన దస్తావేజు లేఖర్ల జీవనోపాధికి విఘాతం ఏర్పడుతున్నందున మరియు రిజిస్ట్రేషన్ సేవలను ప్రైవేటీకరణ చేయడం వలన ప్రజల ఆస్తులకు భద్రత ప్రశ్నార్థకంగా మారే అవకాశం ఉన్నందున, సదరు జి ఓ 396 పైన ఆందోళన వ్యక్తపరుస్తూ రాష్ట్ర దస్తావేజు లేఖర్ల సంక్షేమ సంఘం పిలుపు మేరకు చెన్నేకొత్తపల్లి సబ్-రిజిస్టర్ కార్యాలయం నందు స్థానిక దస్తావేజు లేఖరులు, డిటిపి ఆపరేటర్లు, వీరి సహాయకులు జులై 20 వ తేదీ 2026 నుండి ,జులై 31 వ తేదీ 2026 వరకు రిజిస్ట్రేషన్ కార్యాలయం వద్ద పెన్ డౌన్'లో పాల్గొంటూ అగ్రిమెంట్లు, దస్తావేజుల తయారీ తదితర సేవలను నిలిపివేస్తూ సహాయ నిరాకరణ ఉద్యమానికి కార్యరూపం దాల్చారు.అధికారులు, ప్రజలు కూడా యిందుకు సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు. అనంతరం డాక్యుమెంట్ రైటర్లు జీవో నెంబర్ 396 పైన స్థానిక సబ్ రిజిస్టర్ శ్రీరామ్ నాయక్ కు వినతి పత్రం సమర్పించారు. దీనిపై సానుకూలంగా స్పందించిన సబ్ రిజిస్టర్ శ్రీరామ్ నాయక్ ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చెన్నేకొత్తపల్లి డాక్యుమెంట్ రైటర్లు ,డిటిపి ఆపరేటర్లు మరియు వారి సహాయకులు పాల్గొన్నారు.

ఫోటో రైట్ అప్

1.సబ్ రిజిస్టర్ కు వినతి పత్రం అందజేస్తున్న డాక్యుమెంట్ రైటర్లు

## ధర్మేంద్రప్రధాన్ రాజీనామా చేయాలి యుటిఎఫ్ నాయకులు




**ధర్మవరం,జులై20.అక్షర టైమ్స్:–** నీట్ పరీక్ష పేపర్ లీకేజీ పేరుతో విద్యార్థులను, టెట్ పరీక్షల పేరుతో ఉపాధ్యాయులను మానసిక ఇబ్బందికి గురి చేసినందుకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర మానవ వనరుల శాఖా మంత్రి ధర్మేంద్రప్రధాన్ తక్షణం రాజీనామా చేయాలని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి శెట్టిపి జయచంద్రా రెడ్డి ,యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ రామకృష్ణ నాయక్, జిల్లా కార్యదర్శి అమర్ నారాయణరెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్ మేరీ వర కుమారి జిల్లా కార్యదర్శి నాగేంద్రమ్మ డిమాండ్ చేశారు ఈ సందర్భంగా యుటియఫ్ నాయకులు మాట్లాడుతూ ఎన్టీఏ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నీట్ పరీక్ష లీకేజీ వల్ల 20మందికి పైగా విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నా స్పందించని కేంద్ర మానవ వనరుల శాఖామంత్రి తక్షణం రాజీనామా చేయాలని డిమాండ్ చేసారు. విద్యార్థులపై తీవ్ర మానసిక ఒత్తిడికి గురిచేసే ఎన్ఐఏను రద్దు చేసి, నీట్ పరీక్షను రాష్ట్రాలు నిర్వహించుకునే విధంగా అవకాశం కల్పించాలని కోరారు. నీట్ పరీక్షలు రద్దు, విద్యారంగ ప్రక్షాళన, విద్యామంత్రి తక్షణం రాజీనామా చేయాలని కోరుతూ పర్యావరణ, సామాజిక విద్యావేత్త సోనమ్వాంగ్ చుక్ చేస్తున్న నిరవధిక నిరాహారదీక్షను భగ్నంచేసి అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు.2010కంటే ముందు నియామకం పొందిన ఉపాధ్యాయులు టెట్ అర్హత సాధించాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు వల్ల దేశంలో 20లక్షలకుమందిపైగా ఉపాధ్యాయులు మానసిక ఒత్తిడికి గురి అవుతున్న కేంద్ర మానవ వనరుల మంత్రి కనీసం స్పందించకపోవడం పట్ల తీవ్ర నిరసన తెలిపారు. 2010 ఏప్రియల్ నుండి అమలులోకి వచ్చిన విద్యాహక్కు చట్టంలో ఉపాధ్యాయుల నియామకానికి టెట్ అర్హత సాధించాలనే నిబంధన పెట్టారని, చట్టం అమలు నుండే వర్తించాల్సిన నిబంధనను, చట్టం అమలుకు ముందు వర్తింపజేయడం సరికాదని తెలిపారు. దీనిపై ఉపాధ్యాయ సంఘాలతో కనీసం చర్చించకుండా, ఉపాధ్యాయుల ఆందోళనకు కారణమైన విద్యాహక్కు చట్టం సెక్షన్ 23(1) సవరణ చేయడానికి ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఉదాసీనంగా వ్యవహరిస్తున్న కేంద్ర విద్యామంత్రి తక్షణం రాజీనామా చేయాలని తెలిపారు.నీట్ పరీక్ష లీకేజీ, టెట్ పరీక్ష నుండి ఉపాధ్యాయులను మినహాయింపు ఇవ్వడంలో నిర్లక్ష్య వైఖరి ప్రదర్శించిన కేంద్ర విద్యాశాఖ మంత్రి వైఖరికి నిరసనగా కార్యక్రమం ధర్మవరం పట్టణంలో కాలేజ్ సర్కిల్లో నిరసన తెలిపారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తక్షణం స్పందించి కేంద్ర మానవ వనరుల శాఖా మంత్రితో రాజీనామా చేయించాలని, ఎన్డీఏను రద్దు చేసి నీట్ లాంటి పరీక్షలు రాష్ట్రాలు నిర్వహించుకునే విధంగా అవకాశం కల్పించాలని, టెట్ నుంచి ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులను మినహాయింపు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం డివిజన్ యుటిఎఫ్ నాయకులు హెచ్ రామాంజనేయులు, పెద్దకోట్ల సురేష్, వెంకట కిషోర్, రాంప్రసాద్, కేజీవి నాగిరెడ్డి, గోపాలరావు, మణిమాల తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ నాయకులకు థ్యాంక్స్ అసలు వాస్తవాలు చెబుతున్నారు

హంద్రీనీవా ప్రాజెక్టు పర్యటన సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత

టీడీపీ నేతలతో కలిసి హంద్రీనీవా పర్యటన

మీ హయాంలో ప్రాజెక్టులు ఆపితే.. మేము పూర్తి చేస్తున్నాం

రాయలసీమకు అసలైన ద్రోహి జగనేనన్న పరిటాల సునీత



**అనంతపురం,జూలై20.అక్షర టైమ్స్:–** హంద్రీనీవా ప్రాజెక్టు విషయంలో మా ప్రభుత్వం చేసిన పనులను ప్రజలకు అర్థమయ్యేలా చెబుతున్నారని.. ఇందుకు వైసీపీ నాయకులకు ధన్యవాదాలు తెలపాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత తెలిపారు. వైసీపీ చేపట్టిన ప్రాజెక్టుల యాత్రకు సమాధానంగా శ్రీ సత్యసాయి జిల్లా టీడీపీ చేపట్టిన హంద్రీనీవా సందర్శన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షుడు ఎంఎస్ రాజు ఆధ్వర్యంలో జరిగిన యాత్రలో ధర్మవరం టిడిపి ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ తో పాటు ఇతర టీడీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ముందుగా రామగిరి మండలం కుంటిమద్ది గ్రామంలో హంద్రీనీవా నీటితో కళకళలాడుతున్న చెరువును పరిశీలించారు. స్థానికంగా ఉన్న రైతులతో వారు మాట్లాడారు. ఎప్పటి నుంచి నీరు వస్తున్నాయి.. ఎవరి హయాంలో మీకు మేలు జరిగిందన్నది ఆరా తీశారు. అలాగే హంద్రీనీవా కాలువ వెంబడి పర్యటన సాగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు హయాంలో పూర్తైన పనులు, దాని ఫలితాలను చూసేందుకు వచ్చిన వైసీపీ నాయకులకు కృతజ్ఞతలు చెప్పాలన్నారు. వారు వాస్తవాలేంటి అన్నది చూపిస్తున్నారన్నారు. మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి లాంటి వారు అసలు నిజాలు చెప్పారన్నారు. వైసీపీ హయాంలో పోలవరంతో పాటు అనేక ప్రాజెక్టులు ఆగిపోయాయారన్నారు. ఎక్కడా తట్టెడు మట్టి ఎత్తకుండా నిలిపివేశారన్నారు. ఇందుకు సాక్ష్యం మా నియోజకవర్గంలోని పేరూరు ప్రాజెక్టేనన్నారు. పేరూరు డ్యాంకు కాలువ త్రవ్వడంతో పాటు సోమర వాండ్లపల్లి, పుట్టకనుమ రిజర్వాయర్ల నిర్మాణానికి చంద్రబాబు 804 కోట్ల నిధులు కేటాయించారన్నారు. 2018లో పనులు ప్రారంభించి.. భూ సేకరణ కూడా చేశామన్నారు. ఆ తర్వాత వచ్చిన వైసీపీ హయాంలో ఒక్క అడుగు ముందుకు పడలేదన్నారు. ఇంతకంటే వైసీపీ చేతగాని తనానికి నిదర్శనం మరొకటి లేదన్నారు. చంద్రబాబు మళ్లీ ముఖ్యమంత్రి అయ్యాకనే ప్రాజెక్టులన్నీ ముందుకు సాగుతున్నాయన్నారు. పేరూరు ప్రాజెక్టు పనులు కూడా మళ్లీ ప్రారంభించామన్నారు. మూడు రిజర్వాయర్లను పూర్తి చేస్తామన్నారు. హంద్రీనీవా ద్వారా రాప్తాడు, ధర్మవరం ప్రాంతంలో చెరువులు నింపామన్నారు. 45చెరువులు మరవలు పారాయని..142చెక్ డ్యాంలు నీటితో కళకళ లాడుతున్నాయన్నారు. అనంతపురం జిల్లా రైతులకు శాశ్వత సాగునీటి భరోసా కల్పించే దిశగా వేగంగా పనులు సాగుతున్నాయని.. గత ఏడాది రికార్డు స్థాయిలో 60 టీఎంసీలకు పైగా నీటిని తీసుకురావడం కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. అటు కుప్పం - ఇటు మడకశిర వరకు నీళ్లు అందించామన్నారు. మడకశిర బ్రాంచ్ కెనాల్ పనులు ఇటీవల చేపట్టామని.. హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ 750కోట్లతో పనులు కూడా ప్రారంభించారన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉంటేనే రాయలసీమకు న్యాయం జరుగుతుందన్నారు. రాయలసీమ ద్రోహి జగన్ అనే విషయాన్ని ఎవరూ మర్చిపోలేదన్నారు. రాజకీయ విమర్శలు, ప్రచారాల కంటే ప్రజల సంక్షేమం, రైతుల అభివృద్ధికే కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని.. హంద్రీనీవా పనులు ఎక్కడ నాసిరకంగా జరిగాయో చూపించాలని.. అలా చూపిస్తే అదే కాంట్రాక్టర్లతో మళ్లీ పనులు చేయిస్తామని ఎమ్మెల్యే సునీత అన్నారు.

## మంత్రి పయ్యావులను కలిసిన బోయపాటి శ్రీనివాసులు



తనకు అవకాశం కల్పించినందుకు మంత్రి పయ్యావుల కేశవ్కి కృతజ్ఞతలు తెలిపిన బోయపాటి శ్రీనివాసులు

**అనంతపురం,జూలై20.అక్షర టైమ్స్:–** అనంతపురం కో-ఆపరేటివ్ సెంట్రల్ కమిటీ చైర్మన్గా నియమింపబడ్డ అనంతపురం జిల్లా కూడేరు మండలం కరుట్లపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ సర్పంచ్ బోయపాటి శ్రీనివాసులు నేడు అనంతపురం నగరంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం అనంతపురం కో-ఆపరేటివ్ సెంట్రల్ స్టోర్స్ లిమిటెడ్ కమిటీ చైర్మన్గా తనను నియమించిన సందర్భంగా, ఈ అవకాశాన్ని కల్పించడంలో కీలక పాత్ర పోషించిన మంత్రి పయ్యావుల కేశవ్ ని శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా బోయపాటి శ్రీనివాసులు మాట్లాడుతూ.. నాపై నమ్మకం ఉంచి ఇంతటి బాధ్యతను అప్పగించిన మంత్రి పయ్యావుల కేశవ్ విశ్వాసాన్ని తప్పకుండా నిలబెట్టుకుంటానని, ఆయనకు జీవితాంతం రుణపడి ఉంటానన్నారు. ప్రభుత్వం ఆశయాలకు అనుగుణంగా పూర్తి నిబద్ధతతో పనిచేస్తూ అనంతపురం కో-ఆపరేటివ్ సెంట్రల్ స్టోర్స్ అభివృద్ధికి, రైతులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు నా వంతు కృషి చేస్తానని తెలిపారు. మంత్రి పయ్యావుల కేశవ్ కూడా బోయపాటి శ్రీనివాసులుకి అభినందనలు తెలియజేస్తూ, నూతన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి రైతులకు, సహకార రంగానికి మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.